# ఎంజీఐటీలో నేడు 'పూర్వ' సమ్మేళనం

మణికొండ, డిసెంబర్ 27 (నమస్తే తెలంగాణ): గండిపేటలోని మహాత్మాగాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాల(ఎంజీఐటీ)లో నేడు పూర్వవిద్యార్థుల సమ్మేళనం అలూమ్ని-2019 (రీయూనియన్ డే) ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.జయశంకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి కళాశాల వ్యవస్థాపక అధ్యక్షుడు డా.వి.మాలకొండారెడ్డి, సీబీఈఎస్ కమిటీ చైర్‌పర్సన్ సంధ్యశ్రీ, సంయుక్త కార్యదర్శి ప్రతాప్‌రెడ్డి, కార్యదర్శి ఎన్.సుభాష్ హాజరవుతారని తెలిపారు. దేశ వ్యాప్తంగా వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వవిద్యార్థులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి రావాలని తెలిపారు. మధ్యాహ్నం మూడు గంటల నుంచి ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు తమ అనుభావాలను పంచుకోవడంతో పాటు పలు సూచనలు, సలహాలను అందజేస్తారని వెల్లడించారు.

నమస్తే తెలంగాణ హైదరాబాద్ Sat, 28 December 2019
https://epaper.ntnews.com/c/47363440

# నేడు ఎంజీఐటీలో 'రెమినెసెన్స్'

మణికొండ: గండిపేటలోని మహాత్మాగాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో శనివారం పూర్వవిద్యార్థుల సమ్మేళనం(రెమినెసెన్స్-2019) నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ జయశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు.

సాక్షి రంగారెడ్డి Sat, 28 December 2019
https://epaper.sakshi.com/c/4

# ఎంజీఐటీ పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు

నార్సింగ్, డిసెంబర్ 28, (ఆంధ్రజ్యోతి): గండిపేటలోని ఎంజీఐటీ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం జరిగింది. ఈ సమ్మేళనంలో పలు విభాగాల పట్టభద్రులైన, పలు సంస్థల్లో ఉన్నత ఉద్యోగాల్లో ఉన్న విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యంతో, అధ్యాపకులతో, ప్రస్తుతం విద్యార్థులతో సమావేశమై కళాశాల అభివృద్ధికి అవసరమైన సూచనలు, సలహాలు అందించారని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. జయశంకర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సి.బి.ఐ.టి అధ్యక్షుడు, ఎంజీవో డాక్టర్ వుండేల మాలకొండారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ రంగాల్లో స్థిరపడిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. కళాశాల స్థాపించిన నాటి నుంచి జరిగిన అభివృద్ధి గురించి వివరించారు. విద్యార్థుల సహాయ సహకారాలు కళాశాల అభివృద్ధికి దోహదపడుతున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆర్‌వీఎస్ఎమ్ రామకృష్ణ, ప్రొఫెసర్ ఎం.ఎస్.ఎన్ రెడ్డి, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

ఆంధ్రజ్యోతి ABN Sun, 29 December 2019
https://epaper.andhrajyothy.com/c

# ఎంజీఐటీలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం




నృత్యం చేస్తున్న విద్యార్థులు

నార్సింగి న్యూస్‌టుడే: గండి పేట మహాత్మాగాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పూర్వ విద్యార్థుల సమ్మేళనం శనివారం కళాశాలలో జరిగింది. ఈ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీబీఐటీ కళాశాల అధ్యక్షుడు, ఎంజీఐటీ సలహాదారు ఉండేల మాలకొండారెడ్డి మాట్లాడుతూ కళాశాల సాధించిన ప్రగతిని వివరించారు. ప్రిన్సిపాల్ డా.జయశంకర్, డైరెక్టర్ ఎంఎస్ఎన్ రెడ్డి, కన్వీనర్ ఆర్‌వీఎస్ఎం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు.